# మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతం

- సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా

3




కెరటం
(సామాన్యుడి ఆయుధం) న్యూస్
ఆదివారం 01 సెప్టెంబర్ 2024
తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ గుర్తింపు పొందిన మీడియా సంస్థ

# నేడు పెన్షన్ విద్రోహ దినం...



- నిరసన కార్యక్రమాలకు టీఎన్జీఓస్ పిలుపు

వనం నాగయ్య, కెరటం న్యూస్ ప్రతినిధి

సెప్టెంబర్ 1వ తేదీన టీజీఈ జేఏసీ తలపెట్టిన పెన్షన్ విద్రోహ దినం నిరసన కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా జిల్లా టీజీఈ జేఏసీ పిలుపునిచ్చింది. శనివారం సాయంత్రం టీఎన్జీఓస్ యూనియన్ కార్యాలయంలో (భవన్) ఉద్యోగ, ఉపాధ్యాయ, పంచాయతీ రాజ్ ఉద్యోగులు, పెన్షనర్లు, డ్రైవర్లు, ఫోర్త్ క్లాస్, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు ఏర్పాటుచేసిన సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ యూనియన్ల నాయకులు మాట్లాడుతూ కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు పెన్షన్ ఎగగొట్టే కుట్ర పన్నుతున్నాయని ఆరోపించారు. పెన్షన్ బిక్ష కాదని హక్కు అని పేర్కొన్నారు. సి పి ఎస్ అంతం, జె ఏ సి పంతం అనే ఒకే ఒక నినాదంతో మిగతా 2లో..

# భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క



2

# అప్రమత్తంగా ఉండండి

- మంత్రి తుమ్మల ఆదేశం

5



# మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం కలిగించాలి: కలెక్టర్

5





# రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు

- అధికారులకు మంత్రి తుమ్మల ఆదేశం

ఖమ్మం వ్యవసాయం, కెరటం న్యూస్

కొనుగోలు కేంద్రంలో రైతులకు ఏలాంటి ఇబ్బందులు రాకుండా పటిష్ట చర్యలు చేపట్టాలని వ్యవసాయ శాఖామంత్రి తుమ్మల నాగేశ్వరరావు అధికారులను ఆదేశించారు. శనివారం మార్కెట్‌లోని పెసర కొనుగోలు కేంద్రాన్ని మంత్రి తుమ్మల గారు అకస్మికంగా మిగతా 2లో..



# నేడు పెన్షన్ విద్రోహ దినం...

(మొదటిపేజీ తరువాయి..)

ఊధ్యమిస్తున్నట్టు పేర్కొన్నారు. ఇందులో ప్రతీ ఉద్యోగి సంఘీభావం ప్రకటించి సి పి ఎస్ ఉద్యోగుల పక్షాన నిలబడి ఉద్యమించాలని పిలుపునిచ్చారు. ఈ నేపథ్యంలోనే మొదటి దశగా సెప్టెంబర్ 1వ తేదీన పెన్షన్ విద్రోహ దినం (నిరసన ర్యాలీ ) కార్యక్రమం చేపట్టాలని నిర్ణయి%శీ%చా మన్నారు. ఈ కార్యక్రమంలో ఉద్యోగ, ఉపాధ్యాయ, కార్మిక, పెన్షనర్లు, పంచాయితీ రాజ్, ఫోర్త్ క్లాస్, డ్రైవర్లు కాంట్రాక్టు, ఔట్ సోర్సింగ్ ఉద్యోగులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాల్సిందిగా కోరుతున్నాం. ఈ సమావేశంలో టిఎన్జీవో,టిజిఓ నాయకులు కొణిదెన. శ్రీనివాసరావు, కస్తాల. సత్యనారాయణ, జమ్మి ఎస్ జైపాల్, మోదుగు.వేలాద్రి, జెఎసి స్టీరింగ్ కమిటీ రాష్ట్ర నాయకులు డి.సైదులు, టియస్ యుటియఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి పారుపల్లి. నాగేశ్వరరావు,పిఆర్టియు నాయకులు వై వెంకటేశ్వర్లు, టీపీటీఎఫ్ నాయకులు ఎస్ విజయ్, ఎ.వి. నాగేశ్వరరావు ఎస్టిఎఫ్ నాయకులు జి. యాదగిరి, మన్సూర్, లెక్చరర్ల నాయకులు కొప్పిశెట్టి. సురేష్, సతీష్, బిక్కు వెంకటేశ్వర్లు, తదితరులు పాల్గొన్నారు.




## భారీ వర్షాలతో అప్రమత్తంగా ఉండాలి: లింగాల కమల్ రాజు



**మధిర, కెరటం న్యూస్ ప్రతినిధి:** మధిర నియోజకవర్గ వ్యాప్తంగా నిన్నటి నుండి ఎడతెరిపి లేకుండా కురుస్తున్న వర్షం పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, వరద ముప్పు ప్రాంతాలలో అధికారులు ఉంటూ ప్రజలకు ఏటువంటి ప్రాణ, ఆస్తి నష్టం జరుగకుండా చూసుకోవాలని కమల్ రాజు అన్నారు.రాష్ట్ర ప్రభుత్వం వెంటనే సహాయక చర్యలను ప్రారంభించాలి అని అన్నారు.ప్రజలు తగిన జాగ్రత్తలు తీసుకోవాలి అని విజ్ఞప్తి చేశారు.

## ప్రజా యుద్ధ నౌక గద్దర్ అన్న అవార్డు అందుకున్న పాగి వెంకన్న



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్ ప్రతినిధి:** గిద్దె గళం వారి ఆధ్వర్యంలో ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న అవార్డును రాష్ట్ర స్థాయిలో ఎంపిక చేసిన వారిలో నేనొక్కడినీ అనునిత్యం ప్రజల్లో ఉంటూ ప్రజలను చైతన్య పరుస్తూ ప్రజలతో మమేకమైన గద్దర్ అన్న ఆశయ సాధనలో అడుగులేస్తూ ప్రజా కలలను ప్రజాపక్షాన ఉంటూ జానపద బాణీలను ఎంపిక చేసుకొని అనునిత్యం ప్రజా సమస్యలపై అవగాహన కల్పిస్తూ తెలంగాణ మలిదశ ఉద్యమంలో నేను సైతం తెలంగాణ అంటూ నడుము కట్టి నడుస్తూ ఢిల్లీ నుంచి గల్లి వరకు గల్లి నుంచి ఢిల్లీ వరకు తెలంగాణ వచ్చేంతవరకు అహర్నిశలు పనిచేసిన అరుదైన కొంతమంది కళాకారులను తొర్రూరు గిద్దె గళం వారు నిర్వహించిన గద్దర్ అన్న సభలో మాకు ఈ అవార్డు రావడం చాలా సంతోషంగా ఉందని జానపద కళాకారుడు పాగి వెంకన్న అన్నారు. ప్రపంచ స్థాయిలో గుర్తించబడిన ఏకైక కళాకారుడు లెజెండ్ ప్రజా యుద్ధనౌక గద్దర్ అన్న అవార్డు ఉస్మానియా యూనివర్సిటీ చైర్మన్ ప్రొఫెసర్ కాసిం సార్ మరియు పృధ్వీరాజ్, దరువు అంజన్న, ప్రముఖ రచయిత బుర్ర సతీష్, నిర్వాహకులు గిద్దె రాంనర్సయ్య కవులు కళాకారులు గాయకుల మధ్య ఈ అవార్డు తీసుకున్న నాకు 25 ఏళ్ల ప్రస్థానంలో గద్దర్ అన్న అవార్డు తట్టుకో ఎంతో సంతోషంగా ఉందని పాగి వెంకన్న తెలిపారు.

## రైతులకు ఇబ్బందులు రానివ్వొద్దు

(మొదటిపేజీ తరువాయి..)

తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కొనుగోలు కేంద్రంలో రైతులకు మద్దతు ధర ప్రకారం పెసలు కొనుగోలుచేయాలన్నారు. దళారులు కానీ, ఇతర ట్రేడ్ లైసెన్స్ దారులు కొనుగోలు కేంద్రం వద్ద క్రయ,విక్రయాలు చేపట్టరాదని, అలాంటి వారిపై చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. ప్రభుత్వ కొనుగోలు కేంద్రాన్ని రైతులంతా సద్వినియోగం చేసుకోవాలని సూచించారు.కొనుగోలు కేంద్రానికి వచ్చిన పెసర ను మంత్రి పరిశీలించారు. వాతావరణ పరిస్థితుల తేమ శాతం నిర్ధారిత ప్రమాణం కంటే ఎక్కువగా ఉందన్నారు. ఎఫ్ఏక్యూ ప్రమాణాల మేరకు ఉన్న పెసరకు కనీస మద్దతు ధర చెల్లించి కొనుగోలు చేయాలని అధికారులను మంత్రి ఆదేశించారు. ఈ సందర్భంగా పెసలను పరిశీలించారు. జిల్లా మార్క్‌ఫెడ్ అధికారి సునీత, జిల్లా వ్యవసాయశాఖాధికారి పుల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# పేదల పక్షపాతి పాటి వెంకటి



**కారేపల్లి, కెరటం న్యూస్:** నిరంతరం పేదల సమస్యలపై పోరాడిని పేదల పక్షపాతి సీపీఐ(ఎం) సీనియర్ నాయకులు చీమలపాడుకు చెందిన అమరజీవి పాటి వెంకటి అని సీపీఐ(ఎం) కారేపల్లి మండల కార్యదర్శి కే.నరేంద్ర అన్నారు. శనివారం కారేపల్లిలో విలేకరులతో మాట్లాడుతూ పాటి వెంకటి 12వ వర్ధంతిని ఆదివారం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. చీమలపాడు ప్రాంతంలో పాటి వెంకటి పేదల గొంతుక మారి సీపీఐ(ఎం) ఆధ్వర్యంలో అనేక పోరాటాలు నిర్వహించారన్నారు. పేదల పక్షపాతిగా రైతు, వ్యవసాయ కూలీ, పోడు సమస్యలపై గళమెత్తి జనం గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. పేదలకు జరుగుతున్న అన్యాయాలపై వారి పక్షాన నిలిచిన నేత పాటి వెంకటి అని కొనియాడారు. ఎర్రజెండాయే పేదలకు అండగా నిలుస్తుందని కడవరకు నమ్మిన నికార్సైన నేత పాటి వెంకటి ఆయన స్మరణతో ఆయన నడిచిన మార్గంలో నడుద్దామన్నారు. పాటి వెంకటి వర్ధంతిని జయప్రదం చేయాలని కోరారు.

## భారీ వర్షాల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

- **డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** రాబోయే రెండు మూడు రోజుల పాటు కూడా భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరూ అప్రమత్తంగా ఉండాలని తెలంగాణ డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క ప్రజలకు సూచించారు. అత్యవసరం అయితే తప్ప ప్రయాణాలు చేయవద్దని కోరారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన ఏర్పాట్లను సంబంధిత అధికారులు పర్యవేక్షించాలని సూచించారు. ప్రజలకు ఏదైనా ఇబ్బందులు ఉంటే స్థానిక అధికారులకు సమాచారం ఇవ్వాలన్నారు. ఎప్పటికప్పుడు వాతావరణ పరిస్థితిని అంచనా వేసి ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులను ఆదేశించారు.

## గ్రామాల్లో వైద్య శిబిరాలు నిర్వహించాలి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** గ్రామీణ ప్రాంతాల్లో విష జ్వరాలతో ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని, వైద్యం అందక ప్రాణాలు కోల్పోతున్నారని, వెంటనే ప్రభుత్వం అన్ని గ్రామాల్లో వైద్య శిబిరాల నిర్వహించి తగిన స్థాయిలో వైద్యం అందించాలని సిపిఐ(ఎం) జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు, వైరా నియోజకవర్గం ఇన్చార్జి భూక్యా వీరభద్రం ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. రోగాలతో గ్రామాలు కునరిల్లుతున్నాయని, ప్రజలకు తగిన స్థాయిలో వైద్యం అందక తీవ్ర అవస్థలకు గురి అవుతున్నారని, ప్రాథమిక వైద్యశాలలో జబ్బులకు దగ్గ మందులు లేవని, వెంటనే అన్ని ప్రాథమిక వైద్యశాలలో అన్నిరకాల మందులు ప్రభుత్వం సరఫరా చేయాలని డిమాండ్ చేశారు. డెంగ్యూ, మలేరియా, చికెన్ గున్యా వలన ప్లేట్ లెట్స్ తగ్గిపోయి ప్రైవేట్ ఆసుపత్రిలో వైద్యం కోసం అప్పుల పాలవుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. ప్రాథమిక వైద్యశాలలకు తగిన స్థాయిలో డాక్టర్లు సిబ్బంది నియమించి ప్రజలకు వైద్యం అందే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు చేపట్టాలని ఆయన ఒక ప్రకటనలో కోరారు. విష జ్వరాలతో మరణించిన వారి కుటుంబానికి ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవడానికి బాధ్యతగా ముందుకు రావాలని కోరారు.

## డీసీఎంఎస్ ఆస్తులను పరిరక్షిస్తాం..

- **డీసీఎంఎస్ చైర్మన్ కొత్వాల**



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** ఉమ్మడి ఖమ్మం, భద్రాద్రి జిల్లా సహకార మార్కెటింగ్ శాఖ కు చెందిన అన్ని ఆస్తులను పరిరక్షిస్తామని డీసీఎంఎస్ చైర్మన్, రాష్ట్ర మార్క్ఫెడ్ డైరెక్టర్ కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. ఇటీవల మధిర లో గల డీసీఎంఎస్ స్థలాన్ని కొంతమంది ఆక్రమించడానికి యత్నించడాన్ని దృష్టిలో పెట్టుకొని శనివారం డీసీఎంఎస్ కార్యాలయంలో పాలకవర్గం సమావేశాన్ని అత్యవసరంగా జరిపారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ మధిర స్థలం ఆక్రమణకు గురికాకుండా పోలీస్ శాఖా పూర్తిగా సహకరించిందని, వారికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా డీసీఎంఎస్ అభివృద్ధిపై, ఇతర వ్యాపార కార్యకలాపాలపై పాలకవర్గం చర్చించిందని కొత్వాల తెలిపారు. ఈ సమావేశంలో డీసీఎంఎస్ డైరెక్టర్లు నాగుబండి శ్రీనివాసరావు, పరుచూరి రవికుమార్, జక్కుల లక్ష్మయ్య, కుంచపు వెంకటేశ్వర్లు, తేళ్ళ కోటయ్య, మారుతీ ఎట్టయ్య, బిజినెస్ మేనేజర్ సందీప్, తదితరులు పాల్గొన్నారు.

# మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతం

- **సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి నున్నా**





**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్ :** మార్క్సిజం ఓ శాస్త్రీయ సిద్ధాంతమని సీపీఐ (ఎం) ఖమ్మం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలని సూచించారు. ఖమ్మం సుందరయ్య భవనంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు వై. విక్రమ్ అధ్యక్షతన శనివారం ఏర్పాటు చేసిన పార్టీ రెండో విడత రాజకీయ శిక్షణ తరగతుల్లో నున్నా నాగేశ్వరరావు మాట్లాడా రు. మానవ సమాజం ఉన్నంత కాలం మార్క్సిజం ఉంటుందని అన్నారు. మార్క్సి స్టులు ప్రజా సమస్యలను విశ్లేషించడంతో పాటు దాని కారణాలను పరిష్కార మార్గాన్ని చూపాలని పేర్కొన్నారు. కాలంతో పాటు ప్రయాణించేది మార్క్సిస్టులు అని స్పష్టం చేశారు. మార్క్సిజం శాస్త్రి సిద్ధాంతమని, కమ్యూనిస్టులు దృఢంగా ఉండాలన్నారు. కాలానుగుణంగా చోటు లిచేసుకునే మార్పు లను మార్క్సిస్టులు అర్థం చేసుకొని, పాలక ప్రభుత్వాల రాజకీయ వ్యూహాలను ప్రజలకు అర్థమయ్యే రీతిలో వివరించాలని తెలిపారు. ప్రజా సమస్యల పరిష్కారానికి మార్క్సిజం ఓ దిక్సూచిలా పనిచేయాలన్నారు. మతోన్మాదా నికి విరుగుడు మార్క్సిజం మాత్రమేనని పేర్కొన్నారు. తొలి రోజు శిక్షణా తరగతుల్లో భాగంగా సిపిఐ(ఎం) జిల్లా కమిటీ సభ్యులు బండారు రమేశ్ ' గతి తార్కిక భౌతిక వాదం'పై బోధించారు. మధ్యాహ్నం పార్టీ సీనియర్ నాయకులు పి. సోమయ్య' కమ్యూనిస్టు ఉద్యమ చరిత్ర' ఆవశ్యకతను వివరించారు.

**శౌర్యయాత్ర కరపత్రం ఆవిష్కరణ**

శిక్షణ తరగతుల ప్రారంభానికి ముందు ప్రజానాట్యమండలి తెలంగాణ రాష్ట్ర కమిటీ రూపొందించిన శౌర్య యాత్ర కరపత్రాన్ని సీపీఐ (ఎం) జిల్లా కార్యదర్శి వర్గం, జిల్లా కమిటీ ఆవిష్కరించింది. సెప్టెంబరు ఒకటి నుంచి 17 వరకు వీరులు నడిచిన దారుల్లో... నిర్వహించే శౌర్య యాత్రను విజయవంతం చేయాల్సిందిగా నున్నా నాగేశ్వరరావు పిలుపునిచ్చారు. వీర తెలంగా ణ సాయుధ పోరాట బాట... వీధి వీధిలో మెరిసే నెత్తుటి పూదోటగా కళారూపాలతో ఈ యాత్ర కొనసాగుతుందని తెలిపారు అదేవిధంగా ఈ యాత్రకు సంబంధించిన బ్రోచెర్ను ఈరోజు విడుదల చేసినారు. ఈ కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు పొన్నం వెంకటేశ్వర్లు, బండి రమేశ్, మాదినేని రమేష్, ఎర్ర శ్రీనివాసరావు ప్రజానాట్యమం డలి ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శి లక్ష్మీనారాయణ,సదానందం, బండి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# టీటీ క్రీడాకారులకు పురస్కారాలు

**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:**ఖమ్మం టేబుల్ టెన్నిస్ క్రీడాకారులకు పురస్కారాలు లాల్ బహదూర్ స్టేడియంలో జరిగిన టేబుల్ టెన్నిస్ ఛాంపియన్ నందు రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ మరియు టేబుల్ టెన్నిస్ ఫర్ లైఫ్ అసోసియేషన్ సభ్యులు తెలంగాణ అప్కమింగ్ ప్లేయర్స్ అవార్డ్స్ ని అందించడం జరిగింది. ఇది ఒక ప్రెస్టేజెస్ అవార్డుగా మన తెలంగాణలో రాబోయే తరాలకు దీటుగా నిలిచే క్రీడాకారులకు ఇచ్చే అత్యున్నత పురస్కారాలుగా పేర్కొనవచ్చు ఈ యొక్క అవార్డులు పొందిన వారిలో ఖమ్మం పట్టణానికి చెందిన 11 సంవత్సరాల విభాగంలో షేక్ ఫైజల్,అనెం ఉజ్వల్ ,బొంతు సాయి శివాని, కోటగిరి హితేష్, ఈలప్రోలు హరి, 13 సంవత్సరాల విభాగంలో గౌరిశెట్టి చార్విక్, అనస్, బిగినర్స్ విభాగమునందు అనుములు శ్రీయాన్ బాలసాని హారిక శ్రీలక్ష్మి, బాలసాని తనమై శ్రీ లకు పురస్కారాలను రాష్ట్ర టేబుల్ టెన్నిస్ అసోసియేషన్ గౌరవాధ్యక్షులు ప్రకాష్ రాజు గారు మరియు టేబుల్ టెన్నిస్ ఫర్ లైఫ్ సభ్యులు దీపేశ్ సింగ్, నరేష్ రెడ్డి,




రాము మరియు ఇతర పెద్దలు ఖమ్మం జిల్లా టేబుల్ టెన్నిస్ అధ్యక్షులు రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాలసాని విజయ్ ఈ యొక్క పురస్కారాలను అందించడం జరిగింది. ఈ యొక్క పోటీలు యందు అద్భుత ప్రతిభ కనబరిచిన ఖమ్మం పట్టణానికి చెందిన పరిటాల జ్వాలిత్ ,పిట్టల మోహిత్ కృష్ణ మరియు అనెం యశ్వంత్ ఈలప్రోలు తరుణ్, జంగాల గౌరీ అర్జున్ లకు చక్కటి అభినందన లభించాయి. తెలంగాణ స్పోర్ట్స్ ప్లేస్ అవార్డులు సాధించిన పట్ల ఖమ్మం జిల్లా క్రీడా అధికారి తంబూరి సునీల్ కుమార్ రెడ్డి మరియు ఖమ్మం జిల్లా ఒలంపిక్ అసోసియేషన్ అధ్యక్షులు పుట్టా శంకర్ మరియు క్రిస్టోఫర్ లు జిల్లా టేబుల్ టెన్నిస్ గౌరవాధ్యక్షులు డాక్టర్ కూరపాటి ప్రదీప్, డాక్టర్ జొన్నలగడ్డ శశికుమార్ డాక్టర్ సుమంత్ డాక్టర్ ప్రవీణ్ మరియు టేబుల్ టెన్నిస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటగిరి ప్రవీణ్ , జాని పాషా, నాగరాజు దేవర సంపేట ఉపేందర్, రవీందర్ ట్రెజరర్ పరిటాల చలపతి, షేక్ మజహర్, అనెం రాజేష్, పిట్టల కామేశ్వరి, సాయి శివ ఇతర సభ్యులు క్రీడాకారులని అభినందించారు.

# ఆర్టీసీలో మీసేవలు శభాష్...

- అందుకోండి మా అభినందనలు...
- ఖమ్మం డిపో మేనేజర్ దినేష్ కుమార్



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ప్రజా రవాణా సంస్థ ఆర్టీసీలో సుదీర్ఘకాలం వివిధ హొదాలలో పనిచేసి ఆరోగ్యంగా సంస్థ నుండి ఉద్యోగ విరమణ పొందుతున్న ఆర్టీసీ ఉద్యోగుల సేవలను “శభాష్ మీ సేవలు అందుకోండి అభినందనలు” అంటూ ఖమ్మం డిపో మేనేజర్ ఉద్యోగులనుఅభినందించారు. శనివారం సాయంత్రం ఖమ్మం నూతన బస్ స్టేషన్ ప్రాంగణంలోని సమావేశ మందిరం లో డిపో మేనేజర్ పి.దినేష్ కుమార్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన అభినందన సభలో ఉద్యోగ విరమణ చేస్తున్న ఉద్యోగులను పూలదండలు, పుష్పగుచ్చాలు, జ్ఞాపికలు,బహుమతులతో ఘనంగా సన్మానించారు.ముందుగా సంస్థ యాజమా న్యం తరపున సన్మాన పత్రం మరియు బహుమతిని ఇచ్చి శాలువాతో డిపో మేనేజర్ దినేష్ కుమార్ మరియు ఆఫీస్ సూపరింటెండెంట్ జయరాజు,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామయ్య లు ఘనంగా సన్మానించారు.సన్మానం పొందిన వారిలో ట్రాఫిక్ ఇన్స్పెక్టర్ ఆకుతోట శ్రీనివాసరావు, రాజ్యలక్ష్మి కంట్రోలర్ చిరుమనేని రామయ్య, వెంకటరత్నమ్మ, మరియు కండక్టర్లు వినుకొండ రామయ్య,రజిని పగడికత్తుల నాగేశ్వరరావు,కమల పొనుగోటి సీతారామా రావు, లక్ష్మి దంపతులు ఉన్నారు.తమను ఘనంగా సన్మానించిన ఆర్టీసీ అధికారులకు, ఉద్యోగ కార్మిక సంఘాల నాయకులకు బంధుమిత్రులకు సన్మాన గ్రహీతలు కృతజ్ఞ తలు తెలిపారు. ఈ కార్యక్రమంలో డిపో మేనేజర్ పి. దినేష్ కుమార్,అసిస్టెంట్ మేనేజర్ (ట్రాఫిక్) రామిశెట్టి రామయ్య, ఆఫీసు సూపరింటెండెంట్ జయరాజు మరియు ఉద్యోగ,కార్మిక సంఘాల నాయకులు గడ్డం లింగమూర్తి, ఎర్రంశెట్టి వెంకటేశ్వర్లు, దమ్మాలపాటి శ్రీనివాసరావు, అప్పన పురుషోత్తమ రావు,తోటకూర శ్రీనివాసరావు,కొమ్ము వినోదరావు,గుండు మాధవరావు,చావా రమేష్,గుగ్గిళ్ళ రోశయ్య,హెచ్చు బసవయ్య రిటైర్డ్ ఉద్యోగుల సంఘం నాయకులు తోకల బాబు,సామినేని శ్యామ్ సుందర్రావు,కందుల వెంకటేశ్వర్లు, జంగం వెంకటేశ్వర్లు, తిప్పారెడ్డి ఉపేందర్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## శంషాబాద్ కె.జి.బి.వి ఘటనపై సమగ్ర విచారణ జరిపంచాలి

**ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటి**



**హైదరాబాద్ బ్యూరో, కెరటం న్యూస్:** రంగారెడ్డి జిల్లా శంషాబాద్ మండలం పరిధిలోని పాలమాకు గ్రామంలో కస్తూరిబా గాంధీ బాలికల పాఠశాలలో సమస్యలపై ప్రశ్నిస్తే వేధిస్తున్నారని,కులం పేరుతో తిడుతున్నారని విద్యార్థులే రోడ్డెక్కి ఆందోళన చేసే పరిస్థితి తెలంగాణలో దాపురించిందని ఈ ఘటనపై రాష్ట్ర ప్రభుత్వం సమగ్ర విచారణ జరిపించి, భాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని భారత విద్యార్థి ఫెడరేషన్ (ఎస్ఎఫ్ఐ) తెలంగాణ రాష్ట్ర కమిటీ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంది. పాఠశాలలో పాఠాలు చెప్పి విద్యాబుద్ధులు నేర్పాల్సిన టీచర్లు , వివక్ష పాటించడం దుర్మార్గపు చర్య ఇలాంటి చర్యలను ప్రభుత్వం ఉపేక్షించకూడదని తెలిపారు. విద్యార్థులకు బోర్ వాటర్ ఇచ్చి టీచర్స్ ప్రత్యేకంగా మినరల్ వాటర్ తెచ్చుకోవడం, సపరేట్ వంటకాలు చేయించుకోవడం చేస్తున్నారు. విద్యార్థులకు వడ్డించే అన్నంలో పురుగులు వస్తున్నాయని ,భోజనం నాణ్యంగా లేదని, నాణ్యమైన భోజనం పెట్టాలని అనేకసార్లు టీచర్స్, ఉన్నతాధికారులు దృష్టికి తీసుకెళ్లిన పట్టించుకో లేదని పైగా ప్రశ్నిస్తున్నరనే కారణంగా టీచర్ల నుండి వేధింపులు పెరిగాయి అన్నారు. సమస్యలు పరిష్కారం చేయాలని అడిగిన విద్యార్థుల కులం వేతికి మరి కులం పేరుతో వేధింపులు



చేస్తున్న సంఘటన విద్యాసంస్థలో వెలుగు చూడటం దుర్మార్గపు చర్య. కనీసం ఉన్నత అధికారులు నుండి కూడా సరైన పర్యవేక్షణ లేదని తెలిపారు. విద్యాసంస్థలో ఉపాధ్యాయులు రెండు వర్గాలుగా విడిపోయి వారి మధ్య ఉన్న విభేదాలతో విద్యార్థులు తీవ్రంగా వేధించడం పై ప్రభుత్వం సమగ్రంగా విచారణ జరిపించాలని ఎస్ఎఫ్ఐ రాష్ట్ర కమిటీ కోరుతుంది.కాంగ్రెస్ ప్రభుత్వం రాష్ట్రంలో గురుకులాలు,కెజీబివిలను పూర్తిగా నిర్లక్ష్యం చేస్తుందని అనేక సమస్యలు ఉన్న వాటిని పరిష్కారం చేయకుండా నిర్లక్ష్యం చేస్తుందని తెలిపారు. తక్షణమే విద్యార్థుల సమస్యలు పరిష్కారం చేయాలని,లేకుంటే రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థుల సమస్యలపై ఆందోళన చేస్తామని తెలిపారు.

## వైజికే మూర్తి సేవలు అమోఘం



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** ప్రభుత్వ విద్య మరియు శిక్షణ సంస్థ నందు గత 15 సంవత్సరాలుగా ఇంగ్లీష్ లెక్చరర్ గా పనిచేస్తూ ఈరోజు ఉద్యోగ విరమణ పొందిన ఎంద్రపల్లి గోపాలకృష్ణమూర్తి సేవలు అమోఘమని డైట్ కాలేజ్ ప్రిన్సిపాల్ శ్రీ సామినేని సత్యనారాయణ గారు అన్నారు ఖమ్మం డైట్ కాలేజ్ నందు ఉద్యోగ విరమణ పొందిన వై జి కే మూర్తి గారి సేవలను కొనియాడుతూ వారు కాలేజీలో పనిచేస్తూనే అనేక పుస్తకాలను రాసి ఎన్నో రకాల మ్యాడ్యూల్స్ ను తయారు చేశారని అన్నారు ఎంతోమంది ఉపాధ్యాయులకు శిక్షకులుగా రాష్ట్ర రిసోర్స్ పర్సన్ గా పనిచేశారని అన్నారు ఎంతోమంది విద్యార్థులను ఉపాధ్యాయులుగా మారడానికి వారి శిక్షణ ఎంతో తోడ్పాటు అందించిందని అన్నారు అనంతరం బోధన మరియు బోధ నేతర సిబ్బంది ఘనంగా శాలువాలతో సత్కరించి మెమొంటోను అందించారు ఈ కార్యక్రమంలో లెక్చరర్స్ బాలమురళి గారు పద్మ సత్యనారాయణ శ్రీనివాసరాజు బోధనేతర సిబ్బంది ఎర్రమల్ల శ్రీనివాసరావు బి నగేష్ కెవి మాధవరావు నవీన్ సందీప్ రామకృష్ణారెడ్డి సుధీర్ అలివేలు సత్యం రవి ముత్తయ్య ప్రభాకర్ రెడ్డి, సూపర్డెంట్ ఎస్ ప్రసాద్, రాజారావు సైదులు తదితరులు పాల్గొన్నారు

## క్రీడా పోటీల విజేతలకు బహుమతులు పంపిణీ



**ఖమ్మం కలెక్టరేట్, కెరటం న్యూస్:** నేషనల్ స్పోర్ట్స్ డే సంద్భంగా ఖమ్మంలో సర్దార్ పటేల్ మైదానం లో జరిగిన ఆటల పోటీలలో కార్యక్రమంలో ఖమ్మం సమీకృత జిల్లా కార్యాలయ సముదాయంలోని రెవిన్యూ ఉద్యోగినిలు పాల్గొన్నారు, ఇందులో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఉద్యోగిని ఎండి హసీన బేగం త్రో బాల్ విభాగం లో 9 మంది టీం తో కలిసి ఫస్ట్ ప్రైజ్ పొందినారు. అలాగే బ్యాడ్మింటన్ డబుల్స్ విభాగం లో ఉద్యాన పట్టు పరిశ్రమ శాఖ ఉద్యోగిని శ్రీమతి ఎండి హసీన బేగం మరియు రెవిన్యూ ఉద్యోగిని శ్రీమతి రజిత కిషోర్ లు మూడవ ప్రైజ్ గెలుపొందారు. వీరిని జిల్లా కలెక్టర్ ముజిమ్మిల్ ఖాన్ అభినందించారు. మునుముందు మహిళలు అన్ని రంగాలలో రాణించాలని కోరారు.

## నర్సరీలను రెన్యూవల్ చేసుకోవాలి...



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** మిరప నర్సరీ లైసెన్స్‌లు రెన్యువల్ చేసుకోవాలని జిల్లా ఉద్యాన, పట్టు పరిశ్రమ అధికారి యం.వి.మధు సూధన్ వివరించారు. తేది.31.08.2024 నాడు ఉదయం 11 గం..లకు వైరా రైతు వేదిక నందు నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు లో జిల్లాలోని నర్సరీ యజమానులను హేచారించారు. ఈ సదస్సు లో ఉద్యాన అధికారి శ్రీ ఆకుల వేణు, శ్రీ జి.నగేష్, నర్సరీ యజమానులు పాల్గొన్నారు. తదుపరి మధ్యానం 2. గంటలకు మధిర రైతు వేదిక నందు నర్సరీ చట్టంపై అవగాహన సదస్సు జరిగినది. జిల్లాలోని నర్సరీ యజమానులను తప్పనిసరిగా మిరప నర్సరీ లు చట్టానికి లోబడి నిబందల ప్రకారం నిర్వహించాలని హేచారించారు. ఈ సదస్సు లో ఉద్యాన అధికారి శ్రీ ఎ. విష్ణు, నర్సరీ యజమానులు పాల్గొన్నారు.

## అప్రమత్తంగా ఉండండి:మంత్రి తుమ్మల ఆదేశం



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో అధికార యంత్రాంగం అప్రమత్తంగా ఉండాలని రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు గారు అధికారులను ఆదేశించారు. శనివారం మధ్యాహ్నం నుంచి ఎడతెరిపిలేని వర్షం కురుస్తున్న నేపథ్యంలో లోతట్టు ప్రాంతాలవాసులు అప్రమత్తంగా ఉండాలన్నారు. ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్లు, ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ కమిషనర్ ఎప్పటికప్పుడు జిల్లాలోని పరిస్థితులపై సమీక్షిస్తూ వెంటనే చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. చెరువులు కుంటలు పొంగిపొర్లుతున్న క్రమంలో ఆయా ప్రాంతాల్లో ప్రజలు సంచరించకుండా తగిన జాగ్రత్తలు తీసుకునేలా అధికారులు సూచనలు చేయాలన్నారు. జిల్లాలోని వివిధ శాఖల అధికారులు హెడ్ క్వార్టర్ వదలకుండా ఆయా ప్రాంతాల్లో సిబ్బందికి సూచనలు చేస్తూ ఎలాంటి ప్రాణ ఆస్తి నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలని అన్నారు. కలెక్టరేట్లో, మున్సిపల్ మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో అందుబాటులోంచిన హెల్ప్ లైన్ సెంటర్లను సంప్రదించాలని సూచించారు. మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని లోతట్టు ప్రాంతాల్లోనీ ప్రజలు భారీ వర్షాల వల్ల గతేడాది ఇబ్బందులు పడ్డారని, అలాంటి ప్రాంతాల్లోని ప్రజలకు ఇబ్బందులు లేకుండా అధికార యంత్రాంగం ముందస్తుగా చర్యలు తీసుకోవాలన్నారు.

## దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిసిన హరినాధబాబు, భద్రకాళి



**ఖమ్మం టౌన్, కెరటం న్యూస్:** ఖమ్మం రూరల్ మండలం మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గా నూతనంగా నియమితులైన బైరు హరినాధబాబు, డైరెక్టర్ కర్లపూడి భద్రకాళి శనివారం మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయ ఇన్ చార్జ్ తుంబూరు దయాకర్ రెడ్డిని మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా దయాకర్ రెడ్డి వారిద్దరిని అభినందించారు. హరినాధబాబుకి పుష్పగుచ్ఛం ఇచ్చి శాలువాతో సత్కరించారు.

# సీపీఎం నాయకుడు తాటి వెంకటేశ్వర్లు మృతి



**ఖమ్మం రూరల్, కెరటం న్యూస్ :** సీపీఎం ఖమ్మం రూరల్ మండల నాయకుడు తాటి వెంకటేశ్వర్లు(40) మరణం ఉద్యమానికి తీరని లోటని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు అన్నారు. మండలంలోని ముత్తగూడెం గ్రామంలో తాటి వెంకటేశ్వర్లు మృతదేహాన్ని సీపీఎం జిల్లా కార్యదర్శి నున్నా నాగేశ్వరరావు,జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ లు శనివారం సందర్శించి తాటి మృతదేహంపై ఎర్రజెండా కప్పి నివాళులర్పించారు.ఈ సందర్భంగా నున్నా మాట్లాడారు.తాటి మరణం సీపీఎం ఉద్యమానికి వారి కుటుంబానికి తీవ్ర నష్టం కలిగించిందన్నారు.పార్టీ మాటనే శిరోధార్యంగా భావించే నాయకుడు అకాల మరణం చెందడం చాలా బాధాకరమన్నారు. వారి కుటుంబానికి పార్టీ ఎల్లప్పుడు అండగా ఉంటుందన్నారు.సీపీఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బండి రమేష్ మాట్లాడారు.తాటి మరణం తీవ్ర ఆవేదనకు గురి చేసిందని, తాటి ఆశయ సాధన కోసం ముత్తగూడెం యువత కృషి చేయాలని కోరారు.డివైఎఫ్ఐ యువకులు,పార్టీ శ్రేణులు,గ్రామస్తులు నడుమ భారీ జన సందోహంతో తాటి అంతిమయాత్ర ఘనంగా నిర్వహించారు. సీపీఎం జిల్లా నాయకులు బండి రమేష్, డివైఎఫ్ఐ యువకులు తాటి పాడే మోశారు. తాటి అంతిమయాత్ర విప్లవ నినాదాలతో మార్మోగింది.మృతునికి భార్య,ఇద్దరు కుమార్తెలు ఉన్నారు.తాటి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించిన వారిలో సీపీఎం మండల కార్యదర్శి నంద్ర ప్రసాద్, నాయకులు ఉరడీ సుదర్శన్ రెడ్డి,పొన్నెకంటి సంగయ్య,పి.మోహన్ రావు,తోట పెద్ద వెంకటరెడ్డి,నందిగామ కృష్ణ,ఏటుకూరు ప్రసాద్ రావు,పొన్నం వెంకటరమణ, కారుమంచి గురవయ్య, పెండ్యాల సుమతిల,రంజాన్,యామిని ఉపేందర్, పి.నాగేశ్వరరావు,బండారు రమేష్,వడ్లమూడి నాగేశ్వరరావు, చామకురి రవి,సంగయ్య, మొరబోయిన పుల్లయ్య,పొన్నం భాస్కర్ రావు, బీఆర్ఎస్ నాయకులు బెల్లం వేణు,గూడా సంజీవ రెడ్డి,కార్పొరేటర్ వలరాజు,డీసీసీబీ మాజీ చైర్మన్ కూరకుల నాగభూషణం,మాజీ సర్పంచ్ భుజంగ రెడ్డి,డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి షేక్ బషీరుద్దీన్,నాయకులు సత్తెనపల్లి నరేష్, కురపాటి శ్రీను,పొన్నం మురళి, జక్కంపూడి కృష్ణ,చాంద్ పాషా,వట్టికోట నరేష్, బొంపెల్లి నాగేంద్రబాబు, చంద్రశేఖర్, సతీష్ కుమార్, మహేష్,సంపత్ తదితరులు ఉన్నారు.

## భారీ వర్షాలతో బీ కేర్ ఫుల్: మంత్రి పొంగులేటి



**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** గత రెండు రోజులుగా ఎడతెరిపి లేకుండా తెలంగాణ వ్యాప్తంగా వర్షాలు కురుస్తున్నాయని ఉమ్మడి ఖమ్మం జిల్లాలో కూడా మరో రెండు నుంచి మూడు రోజుల పాటు భారీ నుంచి అతి భారీ వర్షాలు కురిసే అవకాశాలు ఉన్నాయని వాతావరణ శాఖ తెలిపిందని కావున ఉమ్మడి ఖమ్మం జిల్లాలోని ప్రజలందరని అప్రమత్తం చేయాలని ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం జిల్లాల కలెక్టర్లను తెలంగాణ రెవెన్యూ , గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఫోన్లో ఆదేశించారు. లోతట్టు ప్రాంతాల్లో నివాసం ఉండే ప్రజలకు కావాల్సిన అన్ని ఏర్పాట్లను చేయాలని సూచించారు. కంట్రోల్ రూం ఏర్పాటు చేసి ప్రజల ఇబ్బందులను తెలుసుకోవాలని సూచించారు. భారీ వర్షాలతో వాగులు,వంకలు పొంగిపొర్లుతున్నాయని అందువలన అత్యవసరం అయితేనే ప్రజలు ఇంటి నుండి వచ్చేలా సూచనలు చేయాలన్నారు. అన్ని శాఖల అధికారులను సమన్వయం చేసుకుని వర్షాల వల్ల ఏర్పడే ఇబ్బందులను పరిష్కరించాలని సూచించారు. ఎప్పటికప్పుడు సంభందిత అధికారులతో మాట్లాడాలన్నారు. సహాయక చర్యలు అవసరమైతే చేపట్టే విధంగా ముందస్తు జాగ్రత్తగా ఉండాలని రెండు జిల్లాల కలెక్టర్లకు మంత్రి పొంగులేటి సూచించారు.

## మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం కలిగించాలి: కలెక్టర్

**ఖమ్మం బ్యూరో, కెరటం న్యూస్:** మెరుగైన వైద్య సేవలతో ప్రజల్లో నమ్మకం పెంపొందించాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ తెలిపారు. శనివారం కలెక్టర్, జిల్లా ప్రభుత్వ ప్రధాన ఆసుపత్రిలోని మాతాశిశు ఆర్యోగ కేంద్రం ఆకస్మిక తనిఖీ చేశారు. క్యాజువాలిటి, ఫార్మసీ, వార్డులు పరిశీలించారు. గర్భిణిలు, క్యాజువల్ వైద్య పరీక్షలకు వచ్చిన గర్బవతులు, రోగుల సహాయకులతో ఆసుపత్రిలో అందుతున్న సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. డెలివరీ రిజిష్టర్లను తనిఖీ చేశారు. ఇడిడి ల వివరాలు అడిగి, రెగ్యులర్‌గా పర్యవేక్షణ చేస్తున్నది, లేనిది అడిగి తెలుసుకున్నారు. ల్యాబరేటరీ పరీక్షల గురించి అడిగి తెలుసుకున్నారు.డెలివరీలు పెంచాలని, గర్భిణులకు రెగ్యులర్ చెకప్ అయ్యేలా చూడాలని తెలిపారు. స్కానింగ్ కేంద్రాలను పరిశీలించి, ఎంతమంది టెక్నీషియన్లు ఉన్నది, ఎన్ని పరీక్షలు చేపడుతున్నది అడిగి తెలుసుకున్నారు. మామోగ్రఫి చేపడుతున్నది, ఎన్ని కేసులు చేసింది అడిగి తెలుసుకున్నారు. పరీక్షల రిజిష్టర్ కలెక్టర్ తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల దృష్ట్యా అప్రమత్తంగా ఉండాలని వైద్య అధికారులు, సిబ్బందిని ఆదేశించారు. రోజుకు సరాసరి పేషంట్ల వివరాలు, ఏ ఏ వైద్యసేవలు అందిస్తున్నది అడిగి తెలుసుకున్నారు. ఎన్ని రకాల వైద్యపరీక్షలు, స్కానింగ్‌లు ఉన్నవి అడిగి తెలుసుకున్నారు. రోజుకు ఎన్ని ప్రసవాలు చేస్తున్నది, ఇడిడి రిజిష్టర్ నిర్వహణ గురించి ఆరా తీసారు. సాధారణ ప్రసవాల గురించి అవగాహన కల్పించాలని, గర్భిణులకు ముందస్తుగా సాధారణ ప్రసవాలకు చేపట్టాల్సిన చర్యలపై చైతన్యం తేవాలన్నారు. వైద్యాధికారులు, రోగులు, రోగుల సహాయకులతో ఆసుపత్రి సేవల గురించి వివరించి, వారికి విశ్వాసం పెంచాలన్నారు. ఆసుపత్రిలో సమస్యలు, కావాల్సిన సౌకర్యాలకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. ఆసుపత్రిలో వైద్యులు అందుబాటులో ఉంటూ వచ్చే వారితో ప్రేమపూర్వకంగా మెలగాలని, వారికి మెరుగైన సేవలు అందించాలని అన్నారు. వ్యక్తిగత, పరిసరాల పరిశుభ్రతపై ప్రజల్లో అవగాహన కల్పించాలన్నారు. జిల్లా ప్రధాన ఆసుపత్రిలో జర్వాలతో బాధపడేవారికి ఒక ప్రత్యేక వార్డు ఏర్పాటుచేసి, చికిత్స అందించాలన్నారు. వార్డులో 24 గంటలు వైద్యాధికారి అందుబాటులో ఉండి, ప్రత్యేక శ్రద్ధ తీసుకొనేలా చర్యలు తీసుకోవాలన్నారు. గర్భిణి స్త్రీలు సాధారణంగా వైద్యపరీక్షలకు వచ్చిన వారికి ఒత్తిడిని జయించే శక్తి కల్పించేందుకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మేటిషన్ రూమ్‌ను కలెక్టర్ సందర్శించారు. గర్బిణిలకు ఏనిమిది సార్లు ప్రక్రియ విధానంను డాక్టర్లు ఈ సందర్భంగా కలెక్టర్ కు వివరించారు. కలెక్టర్ కాన్పుల వార్డు, ఐసియు, ఇన్ బోర్న్ యూనిట్, నవజాత శిశు సంరక్షణ కేంద్రం, అమృతం తల్లిపాల కేంద్రం, తల్లిపాలను సేకరించి, నీల్వ ఉంచే కేంద్రాలను కలెక్టర్ పరిశీలించారు. టాయిలెట్ల మరమ్మతులకు ప్రతిపాదనలు సమర్పించాలన్నారు. కలెక్టర్ పర్యటన సందర్భంగా శిక్షణ సహాయ కలెక్టర్ మిర్నల్ శ్రేష్ఠ, డిప్యూటీ సూపరింటెండెంట్ డా. కిరణ్ కుమార్, ఆర్ఎంఓ డా. రాంబాబు, వైద్యాధికారులు, ఉన్నారు.